RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -141 పేజీలు - 04 వెల - 04/- సోమవారం 10 మార్చి 2025

# టీమిండియా... ఛాంపియన్





## ఫైనల్లో కివీస్ మటాష్ -4 వికెట్ల తేడాతో ఇండియా విన్

## 252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన

## రాణించిన హిట్ మ్యాన్...

## కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్

**మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది. చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు.

ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది. అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్ 29, కేఎల్ రాహుల్ 34 (నాటౌట్), జడేజా 9 (నాటౌట్) తలో చేయి వేసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, మైకేల్ బ్రేస్వెల్ 2, కైల్ జేమీసన్ 1, రచిన్ రవీంద్ర 1 వికెట్ తీశారు.

కాగా, ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అంతేకాదు, టోర్నీలో ఒక్కసారి కూడా టాస్ గెలవకుండానే ఏకంగా టైటిల్ నెగ్గడం విశేషం.

మిగతా 6లో


# బలహీనవర్గాలకే

## మూడు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

### ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

### మార్చి 20న పోలింగ్

### టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు



**అమరావతి మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు.

శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత.కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

# అభ్యర్థులు ఖరారు

### ఎంఎల్ఏ కోటా ఎంఎల్సిఅభ్యర్థులుగా

### అద్దంకి దయాకర్,విజయశాంతి, శంకర్ నాయక్

### అభ్యర్థులఎంపికలో సామాజిక సమతూకం

### బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు

### శ్రవణ్, సిపిఐ అభ్యర్థిగా నెల్లికంటి

### సత్యం యాదవ్ నేడు నామినేషన్ల దాఖలు

### నల్లగొండ జిల్లాకునాలుగు ఎంఎల్సిలు



**హైదరాబాద్ మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లువేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది.

# టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

### తిరుపతిలో గుండెపోటుతో మరణించిన గరిమెళ్ల

### గరిమెళ్ల వయసు 76 సంవత్సరాలు

### ప్రగాఢ సానుభూతి తెలిపిన టీటీడీ చైర్మన్



2లో

# నేటినుంచే పార్లమెంటు


### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా

### మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు

### నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన

**న్యూఢిల్లీ,మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు

మిగతాది 2లో...



# సహాయక చర్యల్లో పురోగతి

### ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

### గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం

### 8 మంది గల్లంతు

### 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



**హైదరాబాద్ మార్చి 9 ఆంధ్ర ప్రగతి:**ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

# అభ్యర్థులు ఖరారు

సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

# నేటినుంచే పార్లమెంటు

ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు.

ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు అస్వస్థత

**న్యూఢిల్లీ, మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అస్వస్థతకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి దాటాక ఆయనకు ఛాతీ నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సిబ్బంది హుటాహుటిన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆదివారం ప్రధాని మోదీ ఎయిమ్స్‌కు వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఆ తర్వాత ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సైతం ఆస్పత్రికి వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు.

# టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు

# భారత్‌కు యుద్ధ ముప్పు

## ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 9ఆంధ్ర ప్రగతి:**
రెండు పొరుగు దేశాల నుంచి ఏకకాలంలో భారత్‌కు యుద్ధ ముప్పు పొంచివుందంటూ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ అంశం తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.



భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్థాన్‌లు కుమ్మక్కవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్, మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండటమేనని పేర్కొన్నారు.చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి నేడున్న పరిస్థితి ఇది అని ఆయన అన్నారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని అన్నారు. అయితే, భారత్ – బంగ్లాదేశ్‌ల మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పోలీసులు.

## -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి,09:**
నంద్యాల జిల్లా ఇంఛార్జ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు గారి సూచనల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# బైరెడ్డి చొరవతో మందిర స్థల వివాదం పరిష్కారం



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మార్చి 09:**నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా మారుతి నగర్ లో ప్రార్థన మందిర స్థలం 39.66 సెంట్లు వివాదంలో ఎస్సీ మాదిగ కుటుంబాలు, బైబిల్ మిషన్ చెందిన వారితో మందిర స్థలం తమదే అంటూ ఒకరినొకరు గత కొన్ని ఏళ్లుగా గొడవలు పడుతూ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఘటనలు అనేకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బైరెడ్డి ఇరువర్గాలను తన గృహము వద్దకు పిలిపించుకొని ఇరువర్గాల అభిప్రాయాలను తెలుసుకొని ప్రార్థన స్థల మందిరం 39.66 సెంట్లలో హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కి 10.సెంట్లు, బైబిల్ మిషన్ మందిరానికి 10 సెంట్లు, మిగతా ఖాళీ స్థలం కమ్యూనిటీ హాల్ కి సంబంధించిందిగా నిర్ణయించి సమస్యకు ఇరువు వర్గాలకు ఆమోద యోగ్యమైన స్థల వివాదాన్ని పరిష్కరించారు. దీంతో ఇరువర్గాలు గత కొన్ని సంవత్సరాలుగా నాయకుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి అలసిపోయామని, మా సమస్యను ఎంతో మంది రాజకీయ నాయకులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పరిష్కరించలేదని, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇరువర్గాల సమస్య పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఇరువర్గాల పెద్దమనుషులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# నంద్యాల పట్టణ ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

నంద్యాల్ జిల్లా అధ్యక్షులుగా ఎం జీవి.రవీంద్రనాథ్. నంద్యాల టౌన్ అధ్యక్షలుగా యు.బాల చంద్రుడు.

-ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షులు దండే దస్తగిరి అధ్యక్షతన సమావేశం.

-ముఖ్య అతిథిగా హాజరైన ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:**
నా ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ, నంద్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఏకగ్రీవంగా, అధికారికంగా ఎన్నుకోవడం జరిగిందని రాయలసీమ రీజియన్ ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ అప్స రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్య రాజు కమిటీలను అధికారికంగా ప్రకటించడం జరిగిందని, నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజే అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా రాష్ట్రస్థాయి నాయకత్వం అండగా ఉంటుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేట్ పాఠశాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యరాజు తెలిపారు. నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా సాయి స్కూలు బత్తిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా బాలాకాడమీ రవీంద్రనాథ్, జిల్లా కార్యదర్శిగా కే.ఆర్.ఆర్ స్కూల్ వాసుదేవారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజరావు, జిల్లా సహాయ కార్యదర్శిగా రాజనాల సుధాకర్ ని ఎన్నుకోవడం జరిగిందని అలాగే నంద్యాల పట్టణ గౌరవాధ్యక్షులుగా రసూల్ ఆజాద్, పట్టణ అధ్యక్షులుగా సమత బాలచంద్రుడు, కార్యదర్శిగా శ్రీనివాస పాండే, కోశాధికారిగా న్యామతుల్లా, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్ లను అధికారికంగా సుబ్రహ్మణ్య రాజు ప్రకటించడం జరిగింది. అప్స రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి అపూర్వ అనుభవమున్న దండే దస్తగిరి నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అప్స అధ్యక్షులు రమేష్ బాబు, తిరుపతి జిల్లా అప్సా కమిటీ మురళీమోహన్, రవి కిండర్ గార్టెన్ కరస్పాండెంట్ పడకండ్ల సుబ్రహ్మణ్యం, పిరమిడ్ స్కూల్ కరస్పాండెంట్ సాగర్ రెడ్డి, నారాయణ స్కూలు చంద్ర, సెయింట్ జాన్స్ స్కూలు టైటస్ విజయ్ కుమార్ తదితర కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

**విజేతలు రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా జట్టులో పాల్గొంటారు - చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ**




జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, ప్రగతి రెడ్డి .




జిల్లా స్థాయి చదరంగం పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:**
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి నిర్వహణలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో 17 సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రామకృష్ణ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు,కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. డాక్టర్ రవికృష్ణ,ప్రగతి రెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ళ నాగరాజు, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత, చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ చక్రవర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,శివుడు, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 10 మార్చి 2025

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్









ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:
నంద్యాల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న నెరవాటి హాస్పిటల్స్ తమ నూతన బ్రాంచ్‌ను పద్మావతి నగర్‌లో స్థాపించడం జరిగింది. ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నెరావటి హాస్పిటల్స్ అధినేత నిరవాటి డాక్టర్ వినోద్ కుమార్ , డాక్టర్ అరుణ కుమారిలు అనేక ఏళ్లుగా నంద్యాల ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న విశ్వసనీయ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతన బ్రాంచ్ ప్రారంభమవడం నంద్యాల ఆరోగ్య రంగంలో మరొక ముందడుగు అని తెలిపారు. ఇది ప్రజలకు మరింత చేరువగా, అధునాతన వైద్య పరికరాలను ఉపయోగించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని అయన అభిప్రాయపడ్డారు.
నంద్యాలలో నూతనంగా ప్రారంభమైన ఈ హాస్పిటల్ నంద్యాల పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాని తెలిపి హాస్పిటల్ యాజమాన్యనికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి ఫరూక్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ , డాక్టర్ ఫాతిమాభి , డాక్టర్ సుమన్ కుమార్ , ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను దూషించిన ఎస్. ఐ.పై చర్యలు తీసుకోవాలి

**-డి. ఐ.జి.కి పిర్యాదు.**
**-రాష్ట్ర బిజెపి అధిష్టానానికి,డి.జి. పి.దృష్టికి తీసుకొని వెలుతా.**
**-నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కొందరు పోలీస్ అధికారులు వైసిపి నాయకుల కొమ్ముకాస్తున్నట్టు తెలుస్తోంది.మండలంలో వైసిపి కి చెందిన బలమైన వర్గం బిజెపి లో చేరడంతో మింగుడుపడని వైసిపి నాయకులు పోలీస్ అధికారులను ఉసిగొలిపినట్టు తెలుస్తోంది. పార్టీలో చేరిన వారిని కించపరిచేవిధంగా మాట్లాడుతూ,చివరకు పార్టీ లను దూషించే స్థాయికి కొందరు పోలీస్ అధికారులు ఉన్నారు.వైసిపి నాయకుల కోసం బిజెపి నాయకులను,బిజెపి పార్టీని ఓ ఎస్. ఐ .దూషించిన సంఘటన నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యా లూరు గ్రామంలో చోటుచేసుకుంది.ఈ సంఘటనపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు మీడియా తో మాట్లాడుతూ యాలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఇటీవల బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే అన్నారు.మండలంలో వైసిపి నాయకులకు పెద్ద ఎదురుదెబ్బ తగలడంతో వైసిపి నాయకులకు దిక్కుతోచనీ పరిస్థితి ఎదురైందని అన్నారు.మండలంలోని కొందరి నాయకుల సూచనల మేరకు గోస్పాడు ఎస్. ఐ. యాలూరు గ్రామం లో ఇటీవల బిజెపి పార్టీలో చేరిన నాయకుల ఇల్లవద్దకు ఉదయాన్నే వెళ్లి బెల్ట్ షాపులు నడుపుతున్నారని వంకతో వారి ఇళ్లవద్ద నడి రోడ్డులో కించపరిచే విధంగా నాయకులను మాట్లాడుతూ,మహిళలు అని చూడకుండా పత్రికల్లో రాయని విధంగా ప్రవర్తించి,బిజెపి పార్టీని దూషించారని అన్నారు.సంఘటన విషయాన్ని నాయకులు తన దృష్టికి తీసుకొని వచ్చారని అభిరుచి మదు పేర్కొన్నారు.గ్రామంలో జరిగిన సంఘటనను విచారించిన తర్వాత జరిగిన విషయాన్ని డి. ఐ. జి.దృష్టికి తీసుకొని వెళ్లినట్లు ఆయన తెలిపారు. బిజెపి న్నాయకులను,మహిళలను కించపరిచే విధంగా మాట్లాడి,బిజెపి పార్టీ నీ దూషించిన గోస్పాడు ఎస్. ఐ.పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు స్పందించకుంటే రాష్ట్ర బిజెపి అధిష్ఠానం,డి.జి. పి.దృష్టికి తీసుకొని వెళతానని పేర్కొన్నారు.పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.పోలీస్ శాఖ బిజెపి పార్టీ నాయకుల ను గౌరవంగా చూడాలని,ఎస్. ఐ.ప్రవర్తన మారాలని అన్నారు.

## రిఫ్రెష్ఓ హెూటల్ అండ్ ప్లే సెంటర్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్ పోయే రోడ్డులో శంకర్ పెట్రోల్ బంకు పక్కన నూతనంగా కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన రిఫ్రెష్ఓ వెజ్ అండ్ నాన్ వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ అండ్ ప్లే సెంటర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రస్తుత బిజీ లైఫ్ లో యువతకు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో అవసరం, అలాంటి వారికి ఉల్లాసాన్ని ఇచ్చే ప్రదేశం రిఫ్రెష్ఓ హెూటల్ అండ్ ప్లే సెంటర్ అని తెలిపారు. అలాగే వీరి దగ్గర నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారం అందించడం అలాగే ఆటలాడుకోవడానికి మినీ స్టేడియం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం హెూటల్ నిర్వాహకులు కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి లను ఎన్ఎండి ఫిరోజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , బుగ్గ రాముడు , జాకీర్, ఇలియాస్, అక్రమ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇప్పించాలని మంత్రి కి వినతిపత్రం



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09: ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంపాయీస్ అసోసియేషన్ సుమారు 30-35 సం?ల పాటు అతి తక్కువ వేతనములతో సర్వీసు పూర్తి చేసుకొని, రిటైర్డ్ అయిన తర్వాత పి. యఫ్ పింఛన్ నుండి 2014 ముందు రిటైర్డ్ అయిన వారికి రూ. 1000, రూ. 1400, ఆ తర్వాత రిటైర్డ్ అయిన వారికి రూ. 2,000 వచ్చుచున్నది. ఈ పింఛన్ ఏ మాత్రము పెరుగుట లేదు. ఈ పింఛనుతో భార్యభర్తలిరు బ్రతుకుట చాలా కష్టంగా ఉన్నదని. ఈ వయస్సులో కొంతమంది పిల్లల ఆదరణ లేక చిన్న చిన్న పనులు చేసుకొన్నప్పటికి బ్రతుకుట భారముగా ఉన్నదని. రాష్ట్ర ప్రభుత్వము వృద్ధులకు ఇచ్చు సామాజిక పింఛను కొరకు ప్రయత్నించగా మా యొక్క ఆధార్ కార్డు నెంబరు కొట్టగానే ఉద్యోగి అని వచ్చుచున్నదని. అందువలన మాకు సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛను ఇచ్చుటకు నిరాకరించుచున్నారని. గత రాష్ట్ర ప్రభుత్వములో ఉన్న మంత్రులు ముఖ్యముగా రవాణాశాఖామాత్యులు మరియు శాసన సభాపతికి అనేకసార్లు మెమోరాండం ద్వారా విన్నవించుకొనుట జరిగినది. కాని మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ శేష ప్రజల ఆదరాభిమానము పొందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు అనేక సౌకర్యాలను కల్పించుచున్నారని. కావున తమరు మా యందు దయవుంచి మా యొక్క హృదయ విదారకమైన పరిస్థితులను . వారి దృష్టికి తీసుకువెళ్ళి మాకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు కూడా వృద్ధులకు ఇచ్చు సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇప్పించవలసిందిగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగస్తులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి మంత్రి ఫరూక్ స్పందిస్తూ ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి దృష్టికి మరియు చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకుపోతామని సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓబులేష్ , చంద్రమౌళి, పీఎం గౌడ్, రమణారెడ్డి, బేడ బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల గురించి మాట్లాడేముందు అవగాహనతో మాట్లాడండి.

**-వాల్మీకి వ్యతిరేకులకు ఎంవీఆర్పీఎస్ నేతల హితవు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:
వాల్మీకులు డిమాండ్ చేస్తున్నది పునరుద్ధరణ మాత్రమే కానీ అవగాహనలేని వారు కులం పేరుతో మాట్లాడటం సబబు కాదుమా పైన చేసిన ఆరోపణలు చేసే వారికి అవి నిరూపించే దమ్ము ఉందావాల్మీకుల అభివృద్ధిని నిరూపించగలరా మీరు ఏవిదంగా ఎస్టి లుగా అయ్యారు,మీ పూర్వీకులు ఎక్కడివారు తెలుపగలరా అని ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర న్యాయ సలహాదారులు బోయ సుబ్బారాయుడు, రాయలసీమ యువత ఇంచార్జ్ రాజునాయుడు ,సీనియర్ నాయకులు శివ శంకర్ నాయుడు లు అన్నారు. ఈ రోజు నంద్యాల కార్యాలయంలో వారు మాట్లాడుతూమీ హక్కులను ప్రభుత్వాలకు తెలుపండి,డిమాండ్ చెయ్యండి కానీ వాల్మీకుల పేరు ఎత్తి వాళ్ళను ఎస్టి లుగా చేర్చవద్దని చెప్పటానికి మీరు ఎవరు,మా హక్కులను అనుభవిస్తూ మా పైన ఆరోపణలు చేసే అర్హత మీకు లేదు మా న్యాయమైన డిమాండ్ పై మాట్లాడేవారికి మద్దతుగా నిలుస్తాం పుట్టపర్తి ఎమ్మెల్యే ,నంద్యాల ఎంపీ గారికి మీరు ఒక్కరే ఓట్లు వేస్తే గెలువలేదు అందరూ ఓట్లు వేశారు,వారికి వాల్మీకుల పట్ల అవగాహన ఉంది,మా స్థితిగతులు వారికి తెలుసు కాబట్టి వాల్మీకుల అంశాన్ని మాట్లాడారు మాట్లాడతారు అడ్డుకునేందుకు మీరెవరు ,మీరు అడ్డుకుంటుంటే మేము చూస్తూ ఉంటామా కచ్చితంగా మేము వారికి అండగా ఉంటాంసమస్యను చెప్పుకునే హక్కు ఉంది,అవగాహన రాహిత్యంతో కులం పేరుతో మాట్లాడితే సహించేది లేదువాల్మీకుల అభివృద్ధిపై చర్చకు సిద్ధం తేదీ నిర్ణయించండి మాట్లాడదాం అంతే కాని అవగాహన రాహిత్యంతో మాట్లాడటం మానుకోండి అంటూ హితవు పలికారు .ఈ సమావేశంలో రాష్ట్ర విద్యార్థి నేత శివ,మండల నేత ఈశ్వరయ్య,ఉద్యోగ సంగనేత రవి,పట్టణ ఉపాధ్యక్షులు టైలర్ శేఖర్,పట్టణ సహాయకార్యదర్శి మల్లికార్జున, ఆర్ఎంపి మధు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీలను అప్పనంగా దోచుకొని..

## "ఫిష్ ఆంధ్రా " కేంద్రాలను ఎత్తివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ రాహుల్ ఎడ్యూ కేషనల్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 09:
నంద్యాల పట్టణం లోని గత ప్రభుత్వ హయాంలో "ఫిష్ ఆంధ్ర" పథకాన్ని పేదలకొరకు తీసుకొచ్చారని కాకపోతే కొందరు ఆ నిధులు తీసుకొని రావాల్సిన రాయితీలను అప్పనంగా తీసుకొని మూడునాళ్ళ ముచ్చటగా ముసివేశారని అలాంటి వారిపై జిల్లా కలెక్టర్ మరియు మత్య శాఖ అధికారులు చర్యలు తీసుకొని వాటిని మళ్ళీ పునరుద్ధరణ చెయ్యాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ రాహూల్ ఎడ్యు కేశనల్ రూలర్ డెవలప్మెంట్ సోసైటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఎజాస్ లు డిమాండ్ చేశారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి జిల్లాలో "ఫిష్ ఆంధ్ర"పథకం కింద చిన్న పెద్ద మధ్య రకం చేపల విక్రయశాలలు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. కేంద్రం నుండి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద యస్సి, యస్టీ, లబ్దిదారులకు 60% ఇతరులకు 40%రాయితీలు ఇచ్చారు కానీ అర్హులైన వారికి కాకుండా అయినా వారికి ఆకులో కానివారికి కంచ్చాలో మాదిరిగా ఇష్టం వచ్చినట్లు నిధులను దూర్వినియోగ పరిచారు. అవికూడా సక్రమంగా అమలు అవుతున్నాయా అంటే మూడునాళ్ళ ముచ్చట మాదిరిగా వాటి ఆనవాళ్లు కూడా లేవని నిధులను అప్పనంగా దొచేసినారాని వారు ఆరోపించారు ఇకానైనా అధికారులు ఎవరికి ఎక్కడ రుణాలు ఇచ్చారో వారినుండి రిఖవరి అయినా చెయ్యాలి లేదా వాటిని సక్రమంగా నైనా యదవిధిగా దుకాణాలు తెరిపించాలని వారు డిమాండ్ చేశారు.

# ఛాంపియన్ టీమిండియా..




## చరిత్ర సృష్టించిన రోహిత్ సేన

భారత్ తీన్‌మార్. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి ముద్దాడింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. భారత స్పిన్నర్ల మాయతో తొలుత న్యూజిలాండ్ 251/7 పరుగులు చేయగా.. లక్ష్యాన్ని భారత్ 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 2002, 2013 తర్వాత 2025లో చాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది. చాంపియన్స్ ట్రోఫీ వేటలో పుష్కర కాల నిరీక్షణకు తెరపడింది. 2013లో చివరగా టైటిల్ సాధించిన భారత్.. 2017లో ఫైనల్‌కు చేరినా ట్రోఫీకి అడుగు దూరంలోనే ఆగిపోయింది. 2025లో గ్రూప్ దశ నుంచి అజేయ రికార్డుతో దండయాత్ర చేసిన టీమ్ ఇండియా 12 ఏండ్ల తర్వాత చాంపియన్స్ ట్రోఫీని మళ్లీ సొంతం చేసుకుంది.

నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబారులో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా.. రోహిత్ శర్మ (76) అర్థ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబారులో ప్రతీకారం తీర్చుకుంది!.

## చాంపియన్స్ ట్రోఫీకి మూడో ముద్దు
## చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా
## ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు
## ఛేదనలో రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు



## రోహిత్ దంచి కొట్టగా..

ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు. ఆదుకున్న శ్రేయస్‌కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్థ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.






## స్కోరు వివరాలు :

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్ :** విల్ యంగ్ (ఎల్బీ) వరుణ్ 15, రచిన్ రవీంద్ర (బి) కుల్దీప్ 37, కేన్ విలియమ్సన్ (సి,బి) కుల్దీప్ 11, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63, టామ్ లేథమ్ (ఎల్బీ) జడేజా 14, గ్లెన్ ఫిలిప్స్ (బి) వరుణ్ 34, మైకల్ బ్రేస్‌వెల్ నాటౌట్ 53, మిచెల్ శాంట్నర్ (రనౌట్) 8, నాథన్ స్మిత్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు :18, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 251.
వికెట్ల పతనం : 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239.
బౌలింగ్ : మహ్మద్ షమి 9-0-74-1, హార్దిక్ పాండ్య 3-0-30-0, వరుణ్ చక్రవర్తి 10-0-45-2, కుల్దీప్ యాదవ్ 10-0-40-2, అక్షర్ పటేల్ 8-0-29-0, రవీంద్ర జడేజా 10-0-30-1.

**భారత్ ఇన్నింగ్స్ :** రోహిత్ శర్మ (స్టంప్డ్) లేథమ్ (బి) రచిన్ 76, శుభ్‌మన్ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31, విరాట్ కోహ్లి (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1, శ్రేయస్ అయ్యర్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48, అక్షర్ పటేల్ (సి) ఓరౌర్క్ (బి) బ్రేస్‌వెల్ 29, కెఎల్ రాహుల్ 34 నాటౌట్, హార్దిక్ పాండ్య (సి,బి) జెమీసన్ 19, రవీంద్ర జడేజా నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (49 ఓవర్లలో 6 వికెట్లకు) 254.
వికెట్ల పతనం : 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.
బౌలింగ్ : కైల్ జెమీసన్ 5-0-24-1, విలియం ఓరౌర్క్ 7-0-56-0, నాథన్ స్మిత్ 2-0-22-0, మిచెల్ శాంట్నర్ 10-46-2, రచిన్ రవీంద్ర 10-1-47-1, మైకల్ బ్రేస్‌వెల్ 10-1-28-2, గ్లెన్ ఫిలిప్స్ 5-0-31-0.




## స్పిన్ మాయ

తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను భారత్ స్పిన్‌తో ఆడుకుంది. మిడిల్ (11-40) ఓవర్లలో ఏకంగా 30 ఓవర్ల పాటు స్పిన్నర్లను ప్రయోగించిన రోహిత్ శర్మ.. కివీస్ బ్యాటర్లకు ముకుతాడు వేశాడు. 180 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ 104 పరుగులే చేసింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు పిచ్ నుంచి లభించిన టర్న్‌తో బ్యాటర్లను తిప్పేశారు. కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో సెమీస్ సెంచరీ హీరోలు రచిన్ రవీంద్ర (37), కేన్ విలియమ్సన్ (11)ను అవుట్ చేసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుణ్ పవర్ ప్లేలో విల్ యంగ్ (15), మిడిల్‌లో గ్లెన్ ఫిలిప్స్ (34)ను సాగనంపాడు. జడేజా సైతం లేథమ్ (14)ను మాయలో పడేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన చేసి కివీస్‌ను కట్టడి చేశారు.

మెరిసిన డార్లీ, బ్రేస్‌వెల్‌టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను పవర్‌ప్లే, డెత్ ఓవర్ల పరుగులే రేసులో నిలిపాయి. ఓపెనర్ రచిన్ రవీంద్ర (37) ఆరంభంలో దూకుడుగా ఆడాడు. దీంతో తొలి పది ఓవర్లలో ఆ జట్టు 69 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (34) మెరువగా.. డార్లీ మిచెల్ (63) అర్థ సెంచరీతో ఆదుకున్నాడు. ఒక్కో పరుగు జోడించిన మిచెల్ కెరీర్‌లో నెమ్మదైన అర్థ సెంచరీ బాదాడు. స్పిన్‌ను ఎదుర్కొని 91 బంతుల్లో ఓ ఫోర్‌తో 50 పరుగుల మార్క్ చేరుకున్నాడు. 40 ఓవర్లలో 172/5తో కష్టాల్లో ఉన్న కివీస్‌ను ఆల్‌రౌండర్ మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్) నిలబెట్టాడు. 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన బ్రేస్‌వెల్ డెత్ ఓవర్లలో కివీస్‌కు 79 పరుగులు అందించాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 251/7 పరుగుల మంచి స్కోరు చేయగల్గింది.

